ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.04.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ మద్యం కుంభకోణం తీహార్ జైలులో ఉన్న BRS ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
2. రాష్ట్రంలో మొత్తం పొద్దుతిరుగుడు పంటను కనీస మద్దతు ధరకే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని BRS పార్టీ సీనియర్ నాయకులు హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
4. మరో రెండు రోజుల పాటు రాష్ట్రానికి తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది.

-------

MLC KAVITHA

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. తన కుమారునికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటీషన్ ను కోర్టు తోసిపుచ్చింది. గత నెల 15న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసి విచారణ అనంతరం 26వ తేదీన తీహార్ జైలుకు తరలించారు. కాగా, రెగ్యులర్ బెయిల్ పిటీషన్ పై విచారణ ఈ నెల 20న జరగనుంది.

(DESK)

Sunflower

రాష్ట్రంలో పొద్దుతిరుగుడు పంటను కనీస మద్దతు ధరకే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని BRS పార్టీ సీనియర్ నాయకులు హరీష్ రావు ఈరోజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 21 వేల ఎకరాల్లో, లక్షా 65 వేల క్వింటాళ్ళకు పైగా పొద్దు తిరుగుడు పంట దిగుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సేకరణ మేరకు దాదాపు నాలుగో వంతు పంటను 6 వేల 760 రూపాయిల కనీస మద్దత్తు ధరకు కొనుగోలు చేశారని, అయితే మూడొంతుల మంది రైతులు మద్దతు ధరకంటే తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆయన వివరించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర చెల్లించి పొద్దు తిరుగుడు పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

(MSL)

PONGULETI

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ రోజు ఆయన వైరా నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన

కాలేశ్వరం ప్రాజెక్టు  దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వృధాగా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. వాస్తవాలను విస్మరించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని బీఆర్ఎస్ నేతలు  విమర్శిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

(DESK)

MLC NAVEEN KUMAR

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే. నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు. గత కొన్ని రోజులుగా మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం అని అన్నారు.  ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో  తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తన ఇంట్లో, గెస్ట్ హౌస్ లో ఏలాంటి తనిఖీలు జరగలేదన్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు.

(PN)

RAHIL ARREST

బీఆర్ఎస్ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌ను ఈ ఉదయం పోలీసులు అరెస్టు  చేశారు. ఆ వెంటనే జడ్జి నివాసంలో హాజరుపరిచారు. ఈనెల 22 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రహేల్‌ను చెంచల గూడా జైలుకు తరలించారు. గతేడాది ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదంలో రాహిల్ ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. యాక్సిడెంట్ అనంతరం రాహిల్ దుబాయ్ పారిపోవడంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. దుబాయ్ నుంచి తిరిగి హైదరాబాద్ కు వస్తుండగా పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో  అదుపులో తీసుకున్నారు.

(DESK)

RONALD ROSE

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్ ఫోర్స్ మెంట్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హైదరాబాద్ జంట నగరాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జీ హెచ్ ఎం సీ అధికారి రోనాల్డు రాస్ తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్ ఫోర్స్ మెంట్ వింగ్ ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలో 12 కోట్ల 62 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకుందని రోనాల్డు రాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దాపు కోటీ 73 లక్షల, 60 వేల 502 రూపాయల విలువ చేసే ఇతర వస్తువులు, 19 వేల 380 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

(PN)

AIIMS CELEBRATIOONS

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లోని ఎయిమ్స్ లో తొలి వ్యవస్థాపక వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎయిమ్స్ సంచాలకులు డాక్టర్ వికాస్ భాటియా ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో ఎయిమ్స్ వైద్యులు, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

(STRINGER)

TS TEMPERATURE

మరో రెండు రోజులపాటు రాష్ట్రానికి తీవ్రమైన ఎండలతోపాటు వడగాల్పులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు బయటకు రావద్దని హెచ్చరించింది. వడగాల్పుల తీవ్రత అధికంగా ఉండటంతో భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులంబ-గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. సూర్యాపేట, భద్రాద్రి-కొత్తగూడెం, నల్లగొండ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీస్తున్నట్టు వాతావరణ విభాగం ప్రకటించింది.

(PN)

వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా క్రమం తప్పకుండ సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలని, కూడళ్లలో, రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లా లో ఎండలు తీవ్రత నేపథ్యంలో ఈ రోజు కలెక్టర్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, వేసవిలో తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు.

( పిటీసీ)

WARANGAL –DRINKING WATER

వరంగల్ జిల్లాలో మంచినీటి ఎద్దడి నివారణకు నిర్దిష్ట కార్యాచరణ చేపట్టారు. ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి గోపితో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో వ్యవసాయ బావుల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. కోటి రూపాయల నిధులతో 1300 చేతి పంపులు, బోర్ వెల్స్, పైపులైన్లు, తదితర మరమ్మతులు నిర్వహిస్తున్నారు. తాగునీటి కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ క్రింద 2.3 కోట్ల రూపాయలతో 170 పనులు చేపట్టి 57 పనులు పూర్తి చేశారు. మిగిలిన 96 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.

(PTC)

2K RUN SIRICILLA

అర్హులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి సూచించారు. ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ రోజు ఉదయం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి బతుకమ్మ ఘాట్ వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా

విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు.  2 కే రన్ లో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

(PTC)

**ECI-SOCIAL MEDIA:**

రానున్న లోకసభ ఎన్నికల్లో యువజనులు మరింత ఎక్కువ సంఖ్యలో పాల్గొనే లాగా చూసేందుకు ఎన్నికల కమిషన్ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా అనేక సృజనాత్మకమైన వినూత్నమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. టర్నింగ్ 18 యు ఆర్ ద వన్ మొదలైన శీర్షికలతో జరిపిన ప్రచార కార్యక్రమాల ద్వారా ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని ఓటింగ్ ల పాల్గొనాలన్న ఇతివృత్తంతో వ్యూహాత్మకంగా సందేశాలు పంపుతోంది. టర్నింగ్ 18 ప్రచారం ద్వారా ఎన్నికల్లో పాల్గొని పట్టణ గ్రామీణ యువజనులు ఎదుర్కొనే సమస్యలు ముఖ్యంగా యువజనులకు ఓటింగ్ పట్ల కల నిరాశక్తత గురించి ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. యు ఆర్ ద వన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియలో వివిధ ఆగస్వాముల విలువైన కృషిని గుర్తిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియల్లో తప్పుడు వార్తలు తప్పుడు సమాచారానికి సంబంధించి ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఇచ్చే పట్టారు. ఎన్నికల కమీషన్ Facebook, Instagram, X, YouTube Public App, WhatsApp Channel, LinkedIn ద్వారా ఈ ప్రచారం చేపడుతోంది.

**NSD**